కాలువ ఇలా.. నీరు పారేదెలా..?

- అస్తవ్యస్తంగా బునాదిగాని కాలువ
- కంప చెట్లు, గుర్రపుడెక్కతో నిండిన వైనం
- సాగు నీరందక ఎండుతున్న పంటలు


రాఘవాపురం సమీపంలో గుర్రపుడెక్కతో నిండిపోయిన బునాదిగాని కాలువ


యర్రబెల్లితండా సమీపంలో బునాదిగాని కాలువలో పెరిగిన కంపచెట్లు

బీబీనగర్ : సాగునీరు పారాల్సిన బునాదిగాని కాలువ.. గుర్రపు డెక్క, కంప చెట్లు, మట్టి దిబ్బలతో నిండిపోయింది. దీంతో చివరి భూములకు సాగునీరు సాఫీగా వెళ్లలేని పరిస్థితి నెలకింది. దీంతో ఎగువ ప్రాంతాల్లోని బునాదిగాని కాలువ ఆయకట్టు రైతుల పంట పొలాలకు సాగునీరు అందడం లేదు. కాలువపై ఆధారపడి సుమారు 3వేల ఎకరాలకు పైగా పంట పొలాలు సాగు చేశారు. కాలువ వెంట సుమారు 400లకు పైగా మోటార్లు బిగించారు. మక్తా అనంతారం, వెంకిర్యాల, పడమటిసోమారం, రాఘవాపురం గ్రామాల వరకు కాలువ ద్వారా సాగునీరు అందుతోంది. మక్తా అనంతారం నుంచి ముగ్దుంపల్లి చిన్నేటివాగు వరకు గల కాలువలో ఎక్కడికక్కడ గుర్రపు డెక్క పేరుకుపోయింది. కంప చెట్ల, బండరాళ్లతో మూసుకొని పోయాయి.దీంతో యర్రబెల్లితండా, యాపగాని తండా, అన్నంపట్ల, ముగ్దుంపల్లి, గొల్లగూడెం, రావిపహాడ్ గ్రామాల రైతులకు సాగునీరు అందని పరిస్థితి నెలకొంది.

మరమ్మతులు శూన్యం..

కాలువ మరమ్మతులకు నోచుకోకపోవడంతో సాగు నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. గతంలో సాగు పనులు ప్రారంభమయ్యేలోపు రైతులకు ఇబ్బందులు కలుగకుండా మరమ్మతులు చేపట్టేవారు. కానీ గత ఏడాది కాలంగా కాల్వను అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కాలువ అధ్వానంగా తయారైంది. కాలువ మరమ్మతులు చేపడితే తప్పా సాగు నీరు రాని పరిస్థితి ఉందని పలువురు వాపోతున్నారు. కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, కంపచెట్లు తొలగించేందుకు తాత్కాలిక మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

పొలం ఎండిపోతుంది



బునాదిగాని కాలువలో గుర్రపుడెక్క పేరుకుపోయింది. దీంతో కాలువలో నీరు పారడం లేదు. నీరందక పొలం ఎండిపోతోంది. కాలువ మరమ్మతులు చేపట్టి పంట పొలాలు ఎండిపోకుండా చూడాలని కోరుతున్నాం.

– చందునాయక్, రైతు, యర్రబెల్లితండా

ఎవరూ పట్టించుకోవడం లేదు



ఏడాది కాలంగా బునాదిగాని కాల్వను అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. గతంలో ఏడాదికోసారి మరమ్మతులు చేపట్టడంతో రైతులకు సాగునీటికి ఇబ్బందులు కలిగేవి కావు. కాలువ ద్వారా గ్రామంలోని చిన్నేటి వాగు నిండి వందల ఎకరాలు పారేది. ఇప్పుడు వాగు వరకు కూడా నీరు రాకపోవడంతో వాగులో చుక్క నీరు లేదు.

– ఒగ్గు పాండు, ముగ్దుంపల్లి

బ్రహ్మోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

బీబీనగర్ : మండలంలోని పడమటి సోమారం గ్రామంలో ఈ నెల 22నుంచి 27వరకు నిర్వహించనున్న శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు.ఆలయ ప్రాంగణంలో గురువారం వివిధ శాఖల అధికారులతో బ్రహ్మోత్సవాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. సమావేశంలో ఉత్సవ కమిటీ చైర్మన్ నందిగారి బసవయ్య, ఈఓ నరేందర్ రెడ్డి, తహల్దార్ శ్రీధర్, సీఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్‌ఐ రమేష్, ఎక్సైజ్ ఎస్‌ఐ గణేష్, ప్రత్యేకాధికారి వెంకటేష్, ఎంపీఓ మాజిద్, ఆలేటి బల్‌రామ్, ఆల్వా గోపాల్ రెడ్డి, వెంకటేష్, శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

త్రిఫ్ట్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి


పట్టణ కేంద్రంలో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : త్రిఫ్ట్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలోని ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు చింతకింది కిరణ్ మాట్లాడుతూ త్రిఫ్ట్ పథకంలో ఇద్దరు అనుబంధ కార్మికులలో ఒకరిని తొలగించడంతో చేనేత కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. రెండు నెలలకు ఒకసారి మగ్గాల ఎంక్వైరీ చేస్తామని అధికారులు చేనేత కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. మగ్గం నేసే ప్రతికార్మికుడి జియోట్యాగింగ్ ఇవ్వాలని, గతంలో మాదిరిగానే త్రిఫ్ట్ పథకంలో ఇద్దరు అనుబంధ కార్మికులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వీరికి బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు భారత భూషణ్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు ప్రవీణ్, సిద్దుల ప్రభాకర్, భాస్కర్, సామల విజయ్, గుజ్జ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

దుప్పట్లు పంపిణీ

భువనగిరి : పట్టణంలోని బాలసదనం, రేస్ చిల్డ్రన్ హోమ్‌లో గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ పట్టణ శాఖ అధ్యక్షుడు వెల్లంకి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి సభ్యులు చంద్రశేఖర్, జంపాల అంజయ్య, బండారు జయశ్రీ, భాస్కర్‌రెడ్డి, రవీందర్, సుజావుద్దీన్, రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు పరిశీలన

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని పెద్దగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సహకారంతో రూ.10 లక్షల ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పక్కీరు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పక్కీరు మల్లారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ, నాయకులు కందాడి యాదిరెడ్డి, గట్టు రాంరెడ్డి, మన్నె ప్రభాకర్‌రెడ్డి, కాసుల మల్లేష్, బాబా పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శిగా దశరథ


నియామకపత్రం అందజేస్తున్న డీఈఓ సత్యనారాయణ

భువనగిరి : మండలలోని చందుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న దశరథరెడ్డిని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ గురువారం గురువారం డీఈవో సత్యనారాయణ నియామక పత్రాన్ని ఆ అందజేశారు. దశరథరెడ్డిని పలు పాఠశాలల పీడీలు, పీఈటీలు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలం

చౌటుప్పల్ రూరల్: ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జైకేసారం గ్రామంలో గురువారం బీఆర్‌ఎస్ గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. బీఆర్‌ఎస్ గ్రామ శాఖ కన్వీనర్‌గా సమ్మిరెడ్డి జనార్దన్ రెడ్డిని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుత్త బాల్‌రెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజు, మహేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆల్మాసీపేట కిష్టయ్య, నాయకులు కోర్పూరి లింగయ్య, దొడ్డి శ్రీశైలం, బోదాసు వెంకటయ్య, నీల శేఖర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

ఆలేరురూరల్ : పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని పంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గణపతి, రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కొలనుపాక గ్రామంలో పంచాయతీ కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బిక్షపతి, సీఐటీయు జిల్లా నాయకులు రమేష్, నాగరాజు, శ్రీకాంత్, ప్రవీల, సురేష్, నర్సయ్య పలువురు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

ఆలేరురూరల్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని బీఆర్‌ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ విమర్శించారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక రైల్వేగేటు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పంతం కృష్ణ, పత్తి వెంకటేష్, జల్లి నర్సింహులు, జింకల రామకృష్ణ, పూల శ్రవణ్, టింకు, ఎండీ ఫయాజ్, కటకం బాలరాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామానికి చెందిన పంజాల దశరథ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆయన మృత దేహాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, అడ్వకేట్ పర్రెపాటి యుగేందర్‌లు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ తీగల నర్సింహా రెడ్డి, నాయకులు దొండ మల్లయ్య, తీగల చంద్రయ్య, లగ్గాని రమేష్, దొండ శ్రీశైలం, తీగల వినోద్, మునుకుంట్ల నర్సయ్య, ఆకుల మహేష్, మల్లేష్, పర్రెపాటి ప్రవీణ్, నవీన్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నోముల స్వామి గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి సమకూర్చిన రూ.10వేల ఆర్థికసాయాన్ని స్థానిక నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ అక్రం, చల్ల సత్యప్రకాష్, మల్లేష్, నోముల ప్రవీన్, విష్ణు, సుర్వి సతీష్ నోముల వంశీ, చిప్పలపల్లి స్వామి, రామచంద్రం, లింగయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాగుపై వంతెన నిర్మించాలని రాస్తారోకో


కొలనుపాక వాగు వద్ద కల్వర్టుపై రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష నాయకులు

ఆలేరురూరల్ : ప్రయాణికుల ప్రాణాలను బలితీసుకుంటున్న కొలనుపాక వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలని గురువారం అఖిలపక్షం ఆధ్వర్యంలో కొలనుపాక ప్రధాన రోడ్డుపై బైఠాయించి గంటపాటు రాస్తారోకో చేశారు. గత ప్రభుత్వం రూ.4.5 కోట్లు మంజూరు చేసినా ఇప్పటి వరకు పనులు మొదలుపెట్టలేదన్నారు. వరదలు వచ్చిన ప్రతీసారి కాజువే దాటుతున్న క్రమంలో నీటి ప్రవాహానికి వాహనాలు జారిపడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కొలనుపాక వాగుపై ఐదు నెలల క్రితం కొబ్బరికాయ కొట్టి ఇటువైపున తొంగి చూడలేదన్నారు.ప్రాణాలు పోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని వాపోయారు. తక్షణమే వంతెన పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, నాయకులు జంగస్వామి, గడ్డం నాగరాజు. ఎం.రాజు, సోమయ్య, శ్రీనివాస్, బాల మల్లేశం, భోగ శ్రీనివాస్, ఎం.బానుచందర్, ప్రవీణ్, ఆర్.కొండల్, రాజు ఐలయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో వడ్డెర సత్రానికి స్థలం కేటాయించాలి


మాట్లాడుతున్నశివరాత్రి అయిలమల్లు

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్టలో వడ్డెర సత్రానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు డిమాండ్ చేశారు. గురువారం యాదగిరిగుట్టలో నిర్వహించిన సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. వడ్డెరలను ఎస్టీలో చేర్చి, వడ్డెర కార్పొరేషన్ తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. వడ్డెరలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పీట్ల మల్లేష్, ఎత్తరి గణేష్, మహేష్, వెంకటయ్య, సురేష్, తిరుపతి, భానుచందర్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలి


యాదగిరిగుట్ట : తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ కృష్ణా రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: రేషన్ కార్డులకు సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం పరిశీలించారు. ఇటీవల గ్రామ సభలో తీసుకున్న రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారావు, ఆర్‌లు విజయసింహారెడ్డి, శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ రాము తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం


కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలోని గుట్ట మీద శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి, గ్రామంలోని మండపం వద్ద శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలను బుధవారం అర్ధరాత్రి ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

రామన్నపేట : మండల కేంద్రంలో గురువారం చేనేత వృత్తిదారుల నుంచి నేతన్న పొదుపు పథకం దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీఓ సాయికుమార్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జెల్ల వెంకటేష్, సీడీఈ శ్రవన్, దొంత నాగరాజు, సంగిశెట్టి సత్యనారాయణ, నారాయణ, దొంత శ్రీరాములు, పాండరి, సత్తయ్య, అంబరుషి, వెంకటేశం, జానకిరాములు, నర్సింహ, బాబు, రవ్వ చందు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రాజాపేట : ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మండలంలోని రఘునాథపురం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. తరగతికి ఒక ఉపాధ్యాయుడుని నియమించాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సీడబ్ల్యూఎస్‌ఎన్ టీచర్స్‌కు పరికరాలు సమకూర్చాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంశీధర్, నేమిల భారత్ కుమార్, రూసీ్స రాణి, సంధ్యారాణి, ధనలక్ష్మి, స్వరూప, వెంకటయ్య, నర్సిరెడ్డి, శ్రావణి, అమృత తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

భువనగిరి : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమకారులకు 200 గజాల స్థలంతో పాటు నాలుగు గదుల ఇళ్లు, రూ. 30వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, కోశాధికారి చంద్రన్న, తెలంగాణ ఉద్యమకారుల వేదిక అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి రాజయ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

వలిగొండ : మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి సాయి సేవక్ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వాణి, సోమనబోయిన సతీష్, బోళ్ల రాం చంద్రమ్, బోళ్ల లలితా శ్రీనివాస్, తాళ్ల శ్రీనివాస్, ఆంజనేయులు, సంజీవ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు జబీనాబేగంకు నివాళి

మోత్కూరు : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు జబీనాబేగంకు గురువారం టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కెనపల్లి వెంకటాచారి, మోత్కూరు శాఖ అధ్యక్షుడు దర్శనం వెంకన్న, కార్యదర్శి అన్నారం సత్తయ్య, గుండాల ప్రధాన కార్యదర్శి దడిపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు దడిపల్లి శ్రీనివాస్, తొర్ర ఉప్పలయ్య, సూరోజు భాస్కరాచారి, సుబ్రహ్మణ్యంశర్మ, ఎం.బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

సరోజినినాయుడు జయంతి

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య సమర యోధురాలు, సరోజిని నాయుడు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంచాల భవాని, రాజగోపాల్, భాగ్యశ్రీ, విశ్వరూపం తదితరులు పాల్గొన్నారు.

నెట్ సెంటర్‌లో తనిఖీ

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ విద్యా నెట్ సెంటర్‌లో మండల వ్యవసాయ శాఖ అధికారి అంజనీ దేవి గురువారం తనిఖీలు నిర్వహించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కోసం దరఖాస్తు చేసుకునే రైతుల నుంచి అధిక ఫీజు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై విచారణ జరిపినట్లు తెలిపారు. . అధికంగా వసూలు చేస్తున్న నెట్ సెంటర్‌పై సీఎస్సీ జిల్లా బ్రాంచ్ మేనేజర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

ముసాయిదా జాబితాపై అభ్యంతరాలుంటే తెలపాలి


మోటకొండూర్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఇందిర


యాదగిరిగుట్ట రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నవీన్‌కుమార్


అడ్డగూడూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీఓ ప్రేమలత

మోటకొండూర్: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలుంటే తెలపాలని ఎంపీడీఓ ఇందిర అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 39 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బొట్ల యాదయ్య, ఝిల్లంల శ్రీధర్‌రెడ్డి, గాదెగాని మాణిక్యం, అనంతుల నర్సిరెడ్డి, తండ కృష్ణ, ఆలేటి బాలరాజు, బొట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం ఎంపీడీఓ డి.బాలాజీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాల వివరాలను అధికారులు, రాజకీయ నాయకులకు వివరించారు. రాజకీయ నాయకుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు దామరోజు సత్యనారాయణచారి, తీపిరెడ్డి సోమిరెడ్డి, కురుమేటి యాదయ్య, పోచం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం ఎంపీడీఓ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో 52పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 27,545 ఓటర్లు ఉన్నారన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ ప్రేమలత ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ నాయకులత సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సంబంధించి ఓటరు, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను చదివి వినిపించారు. మండలంలో మొత్తం 44 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సీపీఎం నాయకులు వలంభట్ల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మారిటి కుమారస్వామి, నాయకులు నారబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రంగనాయకస్వామి రథోత్సవం


రథోత్సవంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలోని శ్రీ భూనీలాదేవి, శ్రీ రంగనాయకస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం రథోత్సవంతో ముగిశాయి. పూలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో స్వామివారిని ప్రతిష్ఠించి డప్పువాయిద్యాలతో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు కట్నకానుకలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పూర్ణాహుతి, చక్రస్నానం, ఆశీర్వచనం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్ట బాలమణిదర్శన్, మాజీ ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, దేవాలయకమిటీ చైర్మన్ జడల అంజయ్య, వైస్ చైర్మన్ చేగూరి ప్రభాకర్, ధర్మకర్తలు మోటె బాలు, పంతంగి భానుప్రకాశ్‌చారి, చెన్నబత్తిని భూషణ్, గుర్రాల శంకరయ్య, ఏనుగు కొండల్‌రెడ్డి, పల్లా విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, గణేశ్, మరిపాల యాదయ్య, సంగెం గణేశ్, భానుచందర్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జడల శివ పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు


సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

రాజాపేట : బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఊట్కూరి అశోక్‌గౌడ్ నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో గురువారం రాత్రి బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు నాయకులు అశోక్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

బొమ్మలరామారం (తుర్కపల్లి) : విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి శోభరాణి అన్నారు. తుర్కపల్లి మండలంలోని మోడల్ స్కూల్‌లో గురువారం నిర్వహించిన ఆంగ్లభాష దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆంగ్ల భాష అంతర్జాతీయ భాషగా ప్రాచుర్యం పొందిందన్నారు. ఆంగ్లంపై పట్టు సాధిస్తే అనేక రంగాల్లో రాణించడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన బోధన సామాగ్రిని ప్రదర్శించారు. కార్యక్రమంలో సంగీత, మహేష్, నవనీత, సరిత, నవీన్, చంద్రారెడ్డి, కార్తీక్, రోజా రమణి, సత్య సిదార్థిని, సునీత, వినోద రాణి, మధు, అరవింద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న తీన్మార్ మల్లన్న

బీబీనగర్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. మండలంలోని కొండమడుగు జెడ్పీ హై స్కూల్‌లో గురువారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూలీల హక్కులకు భంగం కలిగించొద్దు

భువనగిరి : ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీల హక్కులకు భంగం కలిగించవద్దని డీఆర్‌డీఏ నాగిరెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో 15వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకం కింద నాణ్యమైన పనులు చేయించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాస్, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ అదిత్య, ప్లాంటేషన్ మేనేజర్ హినయత్ అలీ పాల్గొన్నారు.

ముసుగు వేయలే..

ఆత్మకూరు(ఎం) : మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు కావడం లేదు. ఎన్నికల కోడ్ వచ్చి 10రోజులు గడుస్తున్న మండల కేంద్రంలోని పలు రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయలేదు. రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, ఎన్టీఆర్, ధర్మభిక్షం విగ్రహాలు ముసుగులు వేయకుండానే దర్శనమిస్తున్నాయి.


ముసుగు వేయకుండా ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం




ముసుగు వేయకుండా ఉన్న రాజీవ్ గాంధీ, ధర్మభిక్షం, ఎన్టీఆర్ విగ్రహాలు